## ప్రధాన మంత్రిని కలిసిన రష్యన్ ఉప ప్రధాన మంత్రి

జూన్ 19, 2014

రష్యన్ ఉప ప్రధాన మంత్రి ద్మిత్రి రోగోజీన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ని కలిసి రాష్ట్రపతి వ్లాదిమిర్ పుతిన్ శుభాకాంక్షలను అందచేశారు మరియు భారత్-రష్యా ల మధ్య ప్రత్యేక మరియు విశేష వ్యూహాత్మక భాగస్వామ్యమును మరింత బలపరచటానికి ఇంకా పెంపోదించటానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కలిసి పనిచేయాలన్న ఆయన కోరికను తెలియ పరచారు. కాల పరీక్షలో నెగ్గిన స్నేహ పూర్వక దేశముగా, భారత్ యొక్క కష్ట కాలములో తోడుగా నిలబడ్డ దేశముగా మరియు భారత్ రక్షణ సామర్ధ్యము పెంచుకోవటములో భాగస్వామిగా నిలబడి, ఆ సందర్భంగా భారత్ లో ఎంతో మంచి పేరు తెచ్చుకున్న దేశముగా రష్యాను ప్రధాని అభివర్ణించారు. ఈ బంధాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలన్న తమ కోరికను ఆయన వ్యక్తపరిచారు. జూన్ 14 న INS విక్రమాదిత్య కు తన ఇటీవలి పర్యటన కు ఆయన గుర్తుచేసుకున్నారు మరియు భారత నావికా దళ సామర్ధ్యములలో ఓ పెద్ద మైలురాయి ని దాటుటములో రష్యా సహకారానికి ఉప ప్రధాన మంత్రి రోగోజీన్ కు తమ ధన్యవాదములు తెలియచేసారు. రాష్ట్రపతి పుతిన్ తో ఫలవంతమైన, బలమైన మరియు ముందు చూపు కలిగిన శిఖర సమ్మేళనము కొరకు ఆయన ఎదురు చూస్తున్నానన్నారు.

న్యూ ఢిల్లీ

జూన్ 19, 2014